RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
# మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI: TGTEL/25/A0237 MANA SAKSHI GONTHUKA
మన సాక్షి గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
విలేకరులు కావలెను
తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న మన సాక్షి గొంతుక (RNI:TGTEL/25/A0237) తెలుగు దినపత్రిక మరియు మన సాక్షి గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.
Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ఆంధ్రప్రదేశ్ సంచిక01 సంపుటి85 పేజీలు 04 సోమవారం08 సెప్టెంబర్ 2025

# దేశానికే ఆదర్శం తెలంగాణ ప్రభుత్వం



మన సాక్షి గొంతుక డెస్క్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఈనెల 15న కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ సభను ఏర్పాటు చేసేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన సన్నాక సమావేశానికి ఆయన ముఖ్య అతిథి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీఇచ్చిన హామీ లో ప్రధానమైన బీసీ డిక్లరేషన్ పై అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఆ బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్ ఉందన్నారు. కేంద్రం బిల్లును పెండింగ్ లో పెట్టిన దానిని అసెంబ్లీలో తీర్మాణం ప్రకారం అమలు చేసి తీరుతామని అన్నారు. కేంద్రం బీసీలపట్ల ఉన్న వివక్షతను ఎండగట్టేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి బీసీ డిక్లరేషన్ పై వివరణ ఇచ్చి ఈ నెల 15న నిర్వహించే బిసి డిక్లరేషన్ సమావేశానికి లక్షకు పైగా ప్రజలు అచ్చే విధంగా చూడాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో పాస్ చేయగానే బిజెపి నాయకలకు ఏం మాట్లాడాలో తెలియకుండా పోయింది అన్నారు



## యూరియా సరఫరా పెరుగుతుంది

మన సాక్షి గొంతుక డెస్క్ రాష్ట్రవ్యాప్తంగా సాగుకు అవసరమైన యూరియాను పూర్తిస్థాయిలో సరఫరా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.రాష్ట్రప్రభుత్వ కృషి ఫలితంగా ఆగస్టులో కేంద్రం నుంచి అదనంగా 40వేల మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందని చెప్పారు. ఇకనుంచి ప్రతీ రోజు 8వేల నుంచి 10వేల మెట్రిక్ టన్నుల యూరియా వివిధ కంపెనీల ద్వారా సరఫరా అవుతుందన్నారు.



## ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర గొప్పది..

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని, గజ్వేల్ జర్నలిస్టుల పాత్ర మరువలేనిదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు.బీఆర్ఎస్ హయాంలో జర్నలిస్టుల కోసం రూ.100 కోట్ల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అద్భుతమైన జర్నలిస్టు కాలనీ నిర్మాణం చేసి ఇండ్లు అందించిన ఘనత అప్పటి కేసీఆర్ ప్రభుత్వానికే దక్కిందన్నారు.



## రేవంత్ తో 'ఫిరాయింపులు ఎమ్మెల్యేల' భేటీ

మన సాక్షి గొంతుక డెస్క్ ఆదివారం సాయంత్రం రేవంత్ నివాసంలో బీఆర్ఎస్ నుండి ఫిరాయించిన పదిమంది ఎంఎల్ఏల్లో తొమ్మిది సమావేశమయ్యారు.ఫిరాయింపులు స్పీకర్ నోటీసులకు ఏమని సమాధానాలు చెబుతారు స్పీకర్ ఆ సమాధానాల విషయంలో ఎలా రియాక్టవుతారు అన్నది సస్పెన్సుగా మారింది.

## రియల్ హీరో సోనూసూద్...



మన సాక్షి గొంతుక డెస్క్ పంజాబ్ వరద బాధితులను పరామర్శించడానికి వెళ్లారు. అమృత్‌సర్‌తో పాటు, బాఘ్‌పూర్, సుల్తాన్‌పూర్ లోధి, ఫిరోజ్‌పూర్ వంటి ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. వరదల్లో ఇళ్లు కోల్పోయిన నిరాశ్రయులను చూసి చలించిపోయిన సోనూసూద్, వారందరికీ కొత్త ఇళ్లను కట్టిస్తానని హామీ ఇచ్చారు. ఈ సహాయం కేవలం కొన్ని రోజుల్లో పూర్తయ్యే పని కాదని, పంజాబ్ కోలుకోవడానికి నెలల సమయం పడుతుందని ఆయన తెలిపారు.

## ప్రభుత్వంపై పోరాడేందుకు సిద్ధం



మన సాక్షి గొంతుక డెస్క్ మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే ఊరుకోను. అవసరమైతే ప్రభుత్వంతో పోరాడేందుకు సిద్ధం. మునుగోడు కోసం ఎంత త్యాగమైనా చేస్తా. ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకోసం ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తా. పార్టీలో చేరినప్పుడు మంత్రి పదవి హామీ ఇచ్చారు. ఆలస్యమైనా ఫర్వాలేదు.. ఎదురుచూస్తా' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఆకాశంలో అద్భుతం



మన సాక్షి గొంతుక డెస్క్ ఈసారి వచ్చిన చంద్ర గ్రహణం సంపూర్ణమైనది. అంతే కాదు ఇది ఈ దశాబ్దానికే అతి పొడవైనది, సుదీర్ఘమైనది. ఈ గ్రహణం ఏకంగా 82 నిముషాల పై దాటి ఉంటుంది. గ్రహణం ఈ రాత్రి రాత్రి 8:58 గంటలకు ప్రారంభమై సెప్టెంబర్ 8న తెల్లవారుజామున 2:25 గంటలకు ముగుస్తుంది. ఈ గ్రహణం దశాబ్దంలో అత్యంత పొడవైన వాటిలో ఒకటి, మొత్తం 82 నిమిషాలు ఉంటుంది మొత్తం సంఘటన ఐదు గంటలకు పైగా ఉంటుంది.అంతే కాదు ఇది చాలా దేశాలకు సుస్పష్టంగా కనిపిస్తుంది.



# రాయిగూడెంలో బీఆర్ఎస్ గల్లంతు

**– పదిరోజుల్లో మూడోసారి కాంగ్రెస్ గూటికి చేరికలు**

**– తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో 50 కుటుంబాలకు కండువా**

మన సాక్షి గొంతుక ప్రతినిధి//మంద అశోక్నేలకొండపల్లి మండలంలోని రాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి దెబ్బ తగిలింది.పదిరోజుల వ్యవధిలో మూడోసారి వరుసగా పెద్ద ఎత్తున చేరికలు జరగడంతో గ్రామంలో బీఆర్ఎస్ ప్రభావం గల్లంతైపోయింది.మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి సమక్షంలో మాజీ ఎంపీపీ కొర్లకుంట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 50 కుటుంబాలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి చేరుతున్న వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీలో చేరటం విశేషం.దీంతో ఆ గ్రామంలో బీఆర్ఎస్‌కి జాడ మిగల్లేదని నేతలు వ్యాఖ్యానించారు.అభివృద్ధి,సంక్షేమమే ప్రజలు కాంగ్రెస్ వైపు ఆకర్షితులవ్వడానికి ప్రధాన కారణమని,పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని దయాకర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, నాయకులు కొడాలి గోవిందరావు, కోసూరి పానకాలు,కుక్కల హనుమంతరావు,ఎనికే జానకిరామయ్య,కోసూరి రాజాబాబు,లక్క రాముడు, వెన్నబోయిన కమలాకర్, ఇరగదిండ్ల నాగరాజు,కోసూరి రమేష్,యడవల్లి సైదులు, వెన్నబోయిన ప్రసాద్,కోసూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొజ్జ గణపయ్య కు వీడ్కోలు



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్నేలకొండపల్లి మండలం అప్పల నరసింహపురం ఎస్సీ కాలనీలో శనివారం నాడు నవరాత్రి వినాయక చవితి సందర్భంగా జరిగిన వినాయక స్వామి విగ్రహ ఊరేగింపు మరియు నిమర్జన కార్యక్రమం ఘనంగా,కోలాహలంగా మహదేవ్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది.స్థానికులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, యువతీ యువకులు కర్పూర హారతులు,రంగులు చల్లుకుంటూ, వాయిద్యాలు,నృత్యాలతో ఊరేగింపును శోభాయమానం చేశారు.ఊరేగింపుకు ముందు మహదేవ్ యూత్ సభ్యుడు కుంభజడ మధు మాధవిలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామిని దర్శించుకొని శోభాయాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన మాజీ జడ్పిటిసి మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జానకి రామయ్య పలు వినాయక నిమజ్జనం కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.గ్రామ వీధులలో బాణాసంచా కాలుస్తూ,జై గణేష్ మహారాజ్ జై వినాయక అంటూ భక్తులు పరవశించారు.మహదేవ్ యూత్ సభ్యులు కుంభజడ మధు, వెంపటి కిరణ్,మాతంగి నవీన్ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో నిమర్జనం ప్రశాంతంగా,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జరపాలని కోరారు.



# మట్టి వినాయకుని 56 కిలోల లడ్డు రూ. 9,11,116 లకు కైవసం

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్ సమీపాన గల శ్రీ విఠలేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకుడి నిమజ్జనం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ లడ్డు ప్రసాదం వేలం పాటలో 56 కిలోల లడ్డూను పట్టణానికి చెందిన వ్యాపారవేత్త పవన్ కుమార్ రెడ్డి పోటా పోటీగా రూ. 9,11,116 దక్కించుకున్నారు. పుర ప్రముఖులు లడ్డూను అందజేశారు. ఆలయ అభివృద్ధి కొరకు లడ్డు వేలంలో వచ్చిన నగదును వినియోగిస్తామని ఉత్సవ కమిటీ సభ్యులు తెలియజేశారు. లడ్డు వేలం పాటలో పలువురు పోటాపోటీగా పాల్గొన్నారు. పోటా కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వై ప్రకాష్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ దండు రాజేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ లు సాత ప్రవీణ్ కుమార్, దండు సంతోష్, అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ నగర్ బహదూర్ అలీ మక్తలో లడ్డూ వేలంపాట సందడి

**51 వేల రూపాయలకు లడ్డూ జ్యోతి సౌండ్ ప్రొప్రైటర్ గణేష్ సొంతం**



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక)అంబేద్కర్ నగర్ బహదూర్ అలీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో లడ్డు వేలంపాట ఉత్కంఠభరితంగా జరిగింది. ప్రారంభం నుంచే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని లడ్డును సొంతం చేసుకోవాలన్న ఆసక్తి చూపించారు.గతేడాదికంటే ఈసారి పోటీ మరింత ఉత్సాహంగా సాగగా, చివరికి లడ్డు 51 వేల రూపాయల వద్ద జ్యోతి సౌండ్ ప్రొప్రైటర్ గణేష్ సొంతం చేసుకున్నారు.తొమ్మిది రోజులపాటు నిత్యపూజలు అందుకున్న ఘననాథుని లడ్డును పొందడం తన అదృష్టమని గణేష్ ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారి ప్రసాదాన్ని సొంతం చేసుకోవడం తన కోరిక అని, అది నెరవేరడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.వేలంపాట కార్యక్రమంలో యూత్ అసోసియేషన్ సభ్యులు, మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలపై ఎలాంటి రాజీ లేదు : మంత్రులు



షాద్ నగర్, సెప్టెంబర్ 8 (మన సాక్షి గొంతుక)రాష్ట్రం అప్పుల బారిన పడినా పేదల సంక్షేమ పథకాలను కొనసాగించడంలో ఎలాంటి వెనుకడుగు ఉండదని మంత్రులు స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం అప్పారెడ్డిగూడ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు.“బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలైన రాష్ట్రం” : మంత్రి వాకిటి శ్రీహరిమంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల బారిన పడిందని, పేదలకు ఇల్లు కట్టిస్తామని మాయ చూపారని మండిపడ్డారు. పేదలకు ఇల్లు ఇస్తే లాభం లేదనే కారణంతో దానిని పట్టించుకోలేదని, కానీ కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్ష కోట్ల రూపాయల కమిషన్‌లు దోచుకున్నారని విమర్శించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి షాద్‌నగర్ ప్రాంతానికి సాగు, తాగు నీరు అందించబోతున్నారని హామీ ఇచ్చారు“పేదలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాం” : మంత్రి జూపల్లి కృష్ణారావుమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతికూలంగా ఉన్నా, పేదలకు ఇళ్లు ఇవ్వాలనే వాగ్దానాన్ని కాంగ్రెస్ నిలబెట్టుకుంటోందన్నారు. గత 64 ఏళ్లలో వచ్చిన ముఖ్యమంత్రులు చేసిన అప్పు కంటే, కేసీఆర్ పదేళ్లలో పదింతలు అప్పు చేసి రాష్ట్రాన్ని భారమయ్యాడని విమర్శించారు.అన్ని అప్పులు చేసినా కనీసం పాలమూరు%-%రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేయలేదని, కేసీఆర్ అవినీతిని ఆయన సొంత కూతురే బయటపెట్టిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నెలకు 6,500 కోట్లు వడ్డీ కడుతున్నా పేదల సంక్షేమం కోసం వెనుకడుగు వేయబోమన్నారు.“4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం” : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గృహప్రవేశం చేసుకున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి అందిస్తామని హామీ ఇచ్చారు.బీఆర్ఎస్ దశాబ్దం పాటు పేదలకు సొల్లు మాటలు చెప్పి మోసం చేసిందని, ఒక్కో సంవత్సరం ఒక లక్ష ఇళ్లు కట్టించినా ఇల్లు లేని పేదలు ఉండరని అన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్లలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, అయితే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడున్నర లక్షల కొత్త రేషన్ కార్డులను మంజూరు చేసిందని వివరించారు.“ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటాం” : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ అప్పారెడ్డిగూడలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం జరగడం తనకు గర్వకారణమని తెలిపారు. పేదలకు ఇల్లు అంటే జీవనాధారమని, అలాంటి ఆస్తిని అందించగలగడం కాంగ్రెస్ ప్రభుత్వ పెద్ద విజయం అని అన్నారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఆత్మగౌరవంతో బతికేలా చేయడమే లక్ష్యమని, నందిగామ మండలంతో పాటు షాద్‌నగర్ నియోజకవర్గం మొత్తం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



# 19వ రేషన్ షాప్ ప్రారంభించిన తాసిల్దార్

మన సాక్షి గొంతుక న్యూస్//మధిర ప్రతినిధి మంద అశోక్
మధిర మండలం వంగవీడు గ్రామంలో 19వ రేషన్ షాప్ ప్రారంభించిన మధిర మండల తాసిల్దార్ ఆర్ రాంబాబు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ తో కలిసి వంగవీటి గ్రామంలో 19వ రేషన్ షాప్ ప్రారంభించారు లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐలూరి సత్యనారాయణ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు మదిర మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ అద్దంకి రవికుమార్,దుంప వెంకటేశ్వరావు రెడ్డి,ఓబుల లక్ష్మారెడ్డి, ఓబుల రామయ్య, పాడిపండ్ల చిట్టిబాబు,చెరుకూరి ప్రసాద్,దర్శి కృష్ణ,దానియేలు,శీను తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయం మూసివేత



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి): చంద్రగ్రహణం సందర్భంగా శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో గల 11వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయాన్ని ఆదివారం ఆలయ కమిటీ సభ్యులు మూసివేశారు. మధ్యాహ్నం గం. 12లకు ఆలయంలో స్వామి వారికి మహానువేదన మంగళనీరాజనం భజన కార్యక్రమాలు పూర్తి చేసి ప్రత్యేక పూజలు చేసి ద్వార బంధనం చేశారు. తిరిగి సోమవారం ఉదయం గం. 5లకు సంప్రోక్షణ, తిరుమంజనము పూజల అనంతరం భక్తులకు సర్వదర్శనాలు, అర్జిత సేవలు యథావిధిగా కొనసాగుతాయని అర్చకులు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్



మన సాక్షి గొంతుక న్యూస్// మధిర ప్రతినిధి మంద అశోక్ బోనకల్ మండల పరిధిలో గల చిన్న బీరవల్లి గ్రామానికి చెందిన దీరుపురపు నారాయణ ఇటీవల అనారోగ్య కారణంగా మరణించారు.అట్టి కుటుంబాన్ని గ్రామ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మానవత దృక్పథంతో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నారాయణ కుటుంబానికి 7000 రూపాయలు ఆర్థిక సహాయం అంద చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజి సర్పంచ్ చంద్రా సరిత శ్రీనివాసరావు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాటుకోండ రమేష్ బాబు,మెట్టల నరసింహారావు,దీరుపురపు పెద్దఅంజి,దీరుపురపు బుజ్జీ, మాడిపల్లి కృపానందం,సంగెపు సీతారాములు,కొచర్లా జయరాజు కొచర్లా అచ్చులు,బుంగా నరసింహారావు,బుంగా లింగయ్య, పాగి సైమన్,కాంగ్రెస్ కార్యకర్తలు మాచిబోయిన కోటయ్య,దేవ్ స్వామి,దీరుపురపు కోటయ్య , దిరిపురపు సైదులు,మార్తి సంగయ్య, తెలగపల్లి శంకర్ యూత్ కాంగ్రెస్ సభ్యులు పేరబత్తిని వినయ్,పేరబత్తిని,కృష్ణ, పేరబత్తిని సంసోను,పేరబత్తిని స్వామి,యడవల్లి మల్లి కర్జున్, తొర్లపాటి అశోక్,గత్తం పున్నారావు,రామరావు,చిన్న సంగయ్య ,బీరెల్లి జగదీష్ అభిమానులు పాల్గొన్నారు.

# నేడే ఛలో కందుకూర్... ఎర్ర గణేష్ మాదిగ




( మన సాక్షిగొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ మాట్లాడుతూ..మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 8వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కందుకూరు నియోజకవర్గ కేంద్రంలో పెన్షన్ పెంచాలి, అర్హులైన ప్రతిఒక్కరికి పెన్షన్ అందజేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించే వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల సన్నాహక మహాసభ విజయవంతం కోసం మహేశ్వరం మండలం, గట్టుపల్లి , కల్వకోల్ గ్రామలలో గ్రామపంచాయతీ ఆవరణ ముందు పెన్షన్ దారుల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షులు ఎర్ర గణేష్ మాదిగ అధ్యక్షత వహించగా, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జి బక్కని రవి మాదిగ మాదిగ పాల్గొని ప్రసంగించడం జరిగింది.పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి పెంచరు..? అడగాల్సిన వాళ్లు అడగరు.. ఇదెక్కడి అన్యాయం చేయూత పెన్షన్ 4వేలకు, వికలాంగుల పెన్షన్ 6 వేలకు పెంచుతామని హామీ ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి 22 నెలలు కావోస్తున్న ఇచ్చిన మాటను అమలు చేయకుండా పెన్షన్ దారులైన పేద వర్గాలకు ద్రోహం చేస్తున్నాడని ప్రకటన.పెన్షన్ పై ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నెరవేర్చకపోతే లక్షలాది మంది చేయూత పెన్షన్ దారులతో ప్రభుత్వంపై ప్రత్యేక్ష యుద్ధాన్ని కొనసాగిస్తామని, వారినీ 21 నెలలుగా మోసం చేస్తున్న వారికి పెన్షన్ దారుల శక్తి ఏంటో ఉద్యమ రూపంగానే చూపిస్తామని హెచ్చరిక.ఈ కార్యక్రమంలో గ్రామ పెన్షన్ దారులు వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ, మహేందర్ మాదిగ,గ్రామ పెన్షన్ దారుల పేర్లు: పెంజర్ల నరసింహా, శివరాజ గౌడ్, బక్కని సత్తయ్య, శాంశిరీ సునీల్, ఎర్ర యాదమ్మ, కొండని భూదేవి, పెంజర్ల సాయిలమ్మ, కటికే అండాలు భారీఎత్తున వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పాల్గొన్నారు

# చాకలి ఐలమ్మ పోరాటం మరువలేనిది...



మన సాక్షి గొంతుక ప్రతినిధి టి రాజగోపాల్ మన సాక్షి గొంతుక సెప్టెంబర్ 7 హైదరాబాద్ తెలంగాణ తొలి మహిళ నేత చాకలి ఐలమ్మ జయంతి వర్ధంతి కార్యక్రమాలు ఈ నెలలో జరుగుతున్నందున వాటి కార్యక్రమాలు విజయవంతం చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు ఆదివారంనాడు ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని బీసీ హక్కుల సాధన సమితి కార్యాలయం లో బీసీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తూ.... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలోనూ స్వాతంత్ర పోరాటంలోనూ అసమాన త్యాగాలు చేసిన బీసీల త్యాగాలను ఈ తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని స్వాతంత్ర ఉద్యమంలోనూ ఆ తర్వాత జరిగిన ప్రపంచ ప్రఖ్యాత తెలంగాణ రైతాంగ పోరాటంలోనూ ఇటీవల జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలోనూ బీసీలు చేసిన త్యాగాల వలన సిద్ధించాయన్న విషయాన్ని నేటి తరానికి అందించాలని ఆయన సూచించారు తెలంగాణ ప్రజలు అత్యంత చైతన్యవంతం కలిగిన వారన్న విషయం ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా తెలిసిపోయిందని, అదే చైతన్య స్ఫూర్తితో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ సాధించుకునే దిశగా ఉద్యమాలు కొనసాగించాలని అందుకు పని పోరాటాలు చేయాలని పోరాటాల ద్వారానే ప్రజలకు కావలసిన అన్ని చట్టాలను అన్ని హక్కులను సాధించుకున్నామని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య బీసీ హక్కుల సాధన సమితి నాయకులు బూర వెంకటేశ్వర్లు జడ శ్రీనివాస్ ఉన్నారు.



# రాక్ స్టార్ యూత్ గణపయ్య ఆశీస్సులు అందరిపై ఉండాలి

( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం కొలనుగూడ గ్రామం లో రాక్ స్టార్ యూత్ అసోసియేషన్ గణపతి స్వామి మండపంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నవరాత్రి పూజలు అందుకున్న గణపతి స్వామి నిమర్జనం వేడుకలు ఈ సందర్భంగా యువకులు ఆటపాటలతో గణపతి స్వామి ఊరేగింపు నిర్వహించారు ఈ కార్యక్రమంలో 2025 లడ్డు గ్రహిత, రసూరి జ్యోతి కరణ్ గొరికల అనిత - బీరప్ప (మాజీ వార్డు మెంబర్)2025 విగ్రహ దాతలు కొంపల్లి సంధ్య- బాల్ రాజు 2024 లడ్డు గ్రహిత, గౌర మాధురి బీరప్ప 2025 లడ్డు దాతలు రాక్ స్టార్ యువజన సంఘం పి.ప్రశాంత్ గౌడ్, ఆర్.వేణుకుమార్,బి.శ్రీకాంత్,జి.శ్రీను,ఆర్ శ్రీధర్, బి.ప్రశాంత్,ఆర్.సాయికిరణ్,జి.అరవింద్, ఎస్డి.జమాల్‌బి.సాయిరెడ్డి,ఎ.శివకుమార్,ఎ.రఖీ గ్రామ గోరికెల్ల బీరప్ప, రాసూరి కరణ్, గౌర బీరప్ప,పోతురాజు మహేష్ గౌడ్, కోడూరి జంగయ్య, గౌర శ్రీశైలం, బండ శ్రీసెల్లం,పోతురాజు యాదయ్య, పోతురాజు లక్ష్మయ్య, గౌర శేఖర్, రాసూరి శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి,పోతురాజు శేఖర్ గౌడ్,మదునూరి రావేంద్ర,రసూరి శ్రీను,బుడెడ్డ శ్రీశైలం,కోపెల్లి బాలూరాజ్,జ్యోతి. రసూల,అనూష. పోతురాజ్,రితిక రసూల,గిరిజ రసూల,లావణ్య గౌర,అనూష గౌర,మాధురి గౌర,అనూష పోతురాజ్,సబిత బుదిధ,పద్మ కోడూరి,శ్రీలత మధునూరి,మానస. గోరికలా,కేతమ్మ,. తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

## 2 లక్షల కు. శివాజీ యూత్ గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న కళ్లెం విక్రం గౌడ్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ లోని కొత్త బస్టాప్ లోని శివాజీ యూత్ గణనాథుని యొక్క లడ్డు వేలం పాటలో రెండు లక్షల రూపాయలకు లడ్డు నీకు కైవాసం చేసుకున్న కళ్లెం విక్రమ్ గౌడ్ మరియు కళ్లెం నాగేష్ గౌడ్ యొక్క వేలంపాటలో పాల్గొని లడ్డుని కైవసం చేసుకోవడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో యూత్ సభ్యులు మరియు గ్రామ పెద్దలు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పంది వెంకట్రామిరెడ్డి



షాద్‌నగర్, సెప్టెంబర్ 7 (మన సాక్షి గొంతుక):రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా పంది వెంకట్రామిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యమకారులు ఆయనను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో జిల్లా బీసీ సేన ఉపాధ్యక్షులు మేకల వెంకటేష్, శేఖర్ గౌడ్, రవి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యమకారి మేకల వెంకటేష్ మాట్లాడుతూ%Ô% "కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరు చేయలేని గుర్తింపును ఉద్యమకారులకు ఇచ్చింది. వెంకట్రామిరెడ్డికి ఈ పదవి రావడం ఆనందకరమైన విషయం. భవిష్యత్తులో ఉద్యమకారుల సంక్షేమానికి తగిన సహాయ సహకారాలు అందుతాయని విశ్వాసం ఉంది. ఈ అవకాశాన్ని కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వం, మా ఎమ్మెల్యే శంకర్, ప్రతాప్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు" అని అన్నారు.

# గణేష్ నిమజ్జనం సందర్భంగా ప్రత్యేక పూజలు



మేడిపల్లి /మన సాక్షి గొంతుకమేడ్చల్ జిల్లా మేడిపల్లి మండలం చెంగిచెర్ల ఎం ఎల్ ఆర్ కాలనీ పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో,కన్నుల పండుగగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఆఖరి ఘట్టమైన నిమజ్జన కార్యక్రమం సందర్భంగా కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణను ప్రారంభించారు, అనంతరం గణపతి లడ్డు వేలం పాటలో పాల్గొని లడ్డు దక్కించుకున్న భక్తులకు వినాయక లడ్డును అందించారు. లడ్డు దక్కించుకున్న వారు పిల్లి అనూష శ్రీకాంత్ 4,86,000 కు లడ్డున కైవసం చేసుకున్నారు. అలాగే ఈ సంవత్సరం గణపతి ఉత్సవాలకు పెద్ద, చిన్న విగ్రహం దాత... వినాయక చవితి రోజు ప్రసాదం దాత మూల రాధిక క్రాంతి కుమార్ రెడ్డి 5వ లెఫ్ట్, స్వామివారికి నిమర్జనం రోజు డీజే స్పాన్సర్ ఇస్లావత్ దుర్గా మాధవరావు 9వ లెఫ్ట్. కేతిరెడ్డి స్వర్ణలత శశిధర్ రెడ్డి పట్టు వస్త్రము 38,000 దక్కించుకున్నారు. బొబ్బల రజిత శ్రీనివాస్ రెడ్డి 52వేలకు గణనాథుని హుండి దక్కించుకున్నారు. వారికి వారి కుటుంబ సభ్యులకు గణనాథుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం. ఈ సందర్భంగా శ్రీ విఘ్నేశ్వరుని సకల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ఆ గణనాథున్ని వేడుకున్నట్లు తెలిపారు. గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో ఎలాంటి విఘ్నాలు లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ఎమ్మెల్యే అక్షయ కాలనీ సభ్యులు కేతిరెడ్డి శశిధర్ రెడ్డి కన్వీనర్, దేవరాజ్, కో కన్వీనర్, విజయేందర్ రెడ్డి, అనంతరెడ్డి ట్రెజరర్, అలగింజీ కిషోర్ నాయుడు, బొబ్బల శ్రీనివాసరెడ్డి, మూల క్రాంతి రెడ్డి, దుర్గాప్రసాద్, యజ్ఞ దత్తు, నవీన్, రామ్ కుమార్, సతీష్ కుమార్, శివారెడ్డి, ఉపేందర్, విజయ్, రాజారెడ్డి, రాములు, రాజు యాదవ్, అమరేందర్ రెడ్డి, వివిధ కాలనీలా అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గౌడ సంఘం గణనాథుని లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్

గౌడ సంఘం గణనాయతుని..వేలంపాటలో.. ఒక లక్ష యాభై ఐదువేల రూపాయలకు కైవసం చేసుకున్న పల్సా శ్రావణ్



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 07) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గౌడ సంఘం గణేష్ ని వద్ద వేలంపాటలో పల్సర్ శ్రావణ్ కీర్తిశేషులు మధుకర్ లడ్డు వేలం పాటలో ఒక లక్ష యాభై ఐదు వేల రూపాయలకు లడ్డుని కైవసం చేసుకున్న శ్రావణ్ గౌడ్ ఈ యొక్క కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు యువకులు, పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## చిన్నారి క్రీవాని ఆశీర్వదించిన ప్రముఖులు


సెప్టెంబర్ 7 మన సాక్షి గొంతుకఆత్మకూరు(ఎం)మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులైన మాజీ ఎంపీటీసీ



సభ్యులు,జమ్ముల కృష్ణారెడ్డి కుమారుడు క్రాంతి కుమార్ రెడ్డి,కోడలు సృజనా పుత్రిక అయిన కృష్ణారెడ్డి ముద్దుల మనవరాలు క్రీవా రెడ్డి జన్మదిన వేడుకలు మోత్కూర్ లోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమంలో ఏనుగు మనోరంజన్ రెడ్డి,ఎలిమినేటి ఇంద్రారెడ్డి,కొలుపుల హరినాథ్,నోముల నర్సిరెడ్డి,పీసరి లింగారెడ్డి,ఎలిమినేటి జహంగీర్, ఎలిమినేటి నగేష్,పొన్న గాని జహంగీర్ గౌడ్,రంగా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## జై శ్రీరామ్ కాలనీ వినాయక లడ్డు వేలం ఉత్సాహం

## 66,500కి నవీన్ గౌడ్ కైవసం



( మన సాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామం జై శ్రీరామ్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు అందుకుని,అందరి కోరికలు తీర్చిన అనంతరం గంగమ్మ తల్లి ఒడికి బయలుదేరే ముందు గణనాథుడి మహాప్రసాదం (లడ్డు)ను వేలం పాటలో భక్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.లడ్డు వేలం వేదిక ఉత్సాహభరిత వాతావరణంతో మార్మోగి,భక్తులు హొరాహొరీగా పోటీపడారు.ఈ సందర్భంగా దేవుడి ప్రసాదాన్ని తుకుగుడ్డ వాసులు,సీతారాములు గౌడ్ అల్లుడు పాశం నవీన్ గౌడ్ 66,500 రూపాయలకు కైవసం చేసుకున్నారు.వేలం పాటలో స్థానిక ప్రజలు,గ్రామ పెద్దలు,గౌరవ అతిథులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.జై శ్రీరామ్ కాలనీ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహోత్సవంలో సాంస్కృతిక కార్యక్రమాలు,భక్తి గీతాలు,నృత్యాలు,హారతుల వాతావరణం భక్తులను ఆకట్టుకున్నాయి.భక్తి శ్రద్ధలతో జరిగిన లడ్డు వేలాల్లో పాల్గొన్న కుటుంబ సభ్యులందరికీ మహా గణనాథుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కాలనీ ప్రజలు,కమిటీ సభ్యులు,వినాయక మండలి సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.





## మెరుగైన వైద్య సేవలు అందించాలి:ఎమ్మెల్సీ కోటిరెడ్డి.

మన సాక్షి గొంతుక ప్రతి నిధినల్లగొండ జిల్లామిర్యాలగూడ పట్టణం.డాక్టర్స్ కాలనీ నందుశ్రీ పాండురంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్ననల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన.హాస్పిటల్ ను రిబ్బన్‌కట్‌చేసిప్రారంభించారు.ఈ కార్యక్రమంలో. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్.డాక్టర్ పాండు,అంజి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.





## బత్తుల తిరుపతయ్య యాదవ్ పార్థివ దేహానికి నివాళులు అర్పించిన, ఏ.కె ఫౌండేషన్ చైర్మన్

మన సాక్షి గొంతుక ప్రతినిధి లింగారెడ్డి నక్కల నాగార్జున సాగర్ నియోజకవర్గం హాలియా పట్టణంలోని యాదవ సంఘం నాయకులు బత్తుల తిరుపతయ్య యాదవ్ నిన్న గుండెపోటు తో మరణించారు అట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి వారి పార్థివ దేవానికి పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన హైకోర్టు న్యాయవాది, ఏ.కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ వారి తో పాటు యాదవ సంఘం నాయకులు బూడిద గోవింద్ యాదవ్, పిల్లి సైదులు యాదవ్, వెంకటయ్య ముదిరాజ్, శంకర్ యాదవ్, మన్నెం కోటి యువత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశనించే గొంతు మూగబోయింది



మన సాక్షి గొంతుక తిరుమలయపాలెం యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జెడ్పి కోఆప్షన్ నెంబర్ సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్ డి జియావుద్దీన్ ఆకస్మిక మృతిలిమృతదేహంపై జెండా కప్పి నివాళులర్పించిన నాయకత్వం అనంతరం సంతాప సభ జరిగింది ఈ యొక్క సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ జియావుద్దీన్ గారి లేని లోటు పార్టీకి తీరని లోటు అని గ్రామాల్లో పార్టీని విస్తరించడం కోసం ఆహార నిశలు కృషి చేసిన మహనీయుడని జెడ్పి కోఆప్షన్ మెంబర్గా మండల సమస్యలపై గల మెత్తి వాటి పరిష్కారం కోసం పనిచేసిన నాయకుడని గ్రామ గ్రామాన పార్టీని విస్తరించటం కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణబద్ధులు కావాలని కష్టపడి పనిచేసే పార్టీని ముందుకు నడిపే దాంట్లో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు యొక్క కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ దాసరి మహేందర్ కొలుచలం స్వామి కాంపాటి బాబురావు దొండేటి నిర్మల్ రావు దళితుల వెంకన్న గుండమల్ల ఉపేందర్ నిరుసుల వెంకటేష్ మోర ఉపేందర్ రెడ్డి రావుల కృష్ణారెడ్డి రావుల వెంకటరామిరెడ్డి దొండేటి సుగుణమ్మ దిండు మంగపతి ఎర్ర పుష్పవతి రజియా బేగం తదితరులు పాల్గొన్నారు

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న గంగం సతీష్ రెడ్డి....




మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ వీర గౌడ్ మనవడు హన్సిత్ విహాన్ గౌడ్ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సర్పంచ్ల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని ,ఆ సిద్దేశ్వరుడి కృప బాబు పై ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ సందర్భంగా చల్లా శ్రీనివాస్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, పులిగిల్ల పూర్ణచందర్, దూడల కనకయ్య గౌడ్, మూషిని రాజు, గుర్రపు బాలరాజు, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ స్కూల్ జేఏసీ ఆధ్వర్యంలో వాహన సారధి పోర్టల్ పై అవగాహన సదస్సు



మేడిపల్లి / మన సాక్షి గొంతుక ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రవాణా శాఖలో వాహన సారధి పోర్టల్ పై తెలంగాణ డ్రైవింగ్ స్కూల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బోడుప్పల్ లో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి జెఎసి చైర్మన్ ఎప్ప శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ సామ శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. రవాణా శాఖలో ప్రవేశపెట్టిన వాహన సారధి పోర్టల్ లో జరిగే సమస్యలపై సాఫ్టవెర్ నిపుణుల చేత డ్రైవింగ్ స్కూల్ సభ్యులకు తగు సూచనలు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలకు తక్షణమే సమస్యను పరిష్కరించడానికి జేఏసీ సిద్ధంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ కొండకింది సురేందర్ రెడ్డి, ముంజల సంతోష్, రాఘవేంద్ర, వెంకటేష్, మేకల కుమార్,రాజు తదితరులు పాల్గొన్నారు.

## 92 వేలు పలికిన ఈశ్వరఆంజనేయ స్వామి దేవాలయం గణపతి లడ్డు



మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని నడిగడ్డ ఈశ్వర స్వామి దేవాలయంలో ప్రతిష్టించి 9 నవరాత్రులు పూర్తి చేసుకున్న గణనాధుని శోభాయాత్ర ఎంతో వైభవపీతంగా శాస్త్రోత్సంగా స్పష్టంగా సాంస్కృతిక కార్యక్రమాల మధ్య నిర్వహించారు. ఇంతకుముందు జరిగిన స్వామివారి లడ్డు ప్రసాదం వేలం పాటలో పెద్ద లడ్డును వర్కల వెంకటేష్ గౌడ్ 92 వేల రూపాయలకు, చిన్న లడ్డు సూరంపల్లి హరిదాస్ సాగర్ 30 వేల రూపాయలకు వేలంపాటలో దక్కించుకున్నారు. మన సాంస్కృతి సాంప్రదాయాలు యువతకు నేర్పాలని ఉద్దేశంతో ప్రతిరోజు 1000 నామాలతో సహస్రనామార్చన, నిత్యం గణపతి హెూమాలు ఈ దేవాలయంలో నిర్వాహకులు జరిపించారని హరిదాసు సాగర్ అన్నారు.

## మల్కాజి రవి, వరలక్ష్మి కుటుంబం కైవసం చేసుకున్న బ్రందావన్ లడ్డూలు



మన సాక్షి గొంతుక. శంషాబాద్బ్రందావన్ టౌన్‌షిప్‌లో గణేశుని నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల కోలాహలంతో వేదిక సందడిగా మారింది.ఈ సందర్భంగా జరిగిన లడ్డు వేలంలో మొదటి లడ్డును మల్కాజి రవి అక్షరాల రూ.42 వేలకే దక్కించుకున్నారు. గత రెండు సంవత్సరాలుగా వరలక్ష్మి కుటుంబం లడ్డును కైవసం చేసుకుంటూ వస్తుండగా, ఈసారి కూడా అదే కుటుంబం రెండో లడ్డును అక్షరాల రూ.50 వేలకే దక్కించుకోవడం విశేషం. ఈ 50 వేలు దాటిన మొత్తం బ్రందావన్ టౌన్‌షిప్‌లో ఇదే మొదటిసారి కావడం గణనీయమైన విషయం.ఈ సందర్భంగా గణేశ్ కమిటీ సభ్యులు, టౌన్‌షిప్ అసోసియేషన్ పెద్దలు వారికి కృతజ్ఞతలు తెలిపారు. రెండు లడ్డులను దక్కించుకున్న కుటుంబాలపై భగవంతుని ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు.కార్యక్రమంలో బ్రందావన్ టౌన్‌షిప్ గణేశ్ కమిటీ, టౌన్‌షిప్ అసోసియేషన్ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## భూసరిహద్దుల వివాదంపై రైతుల ఫిర్యాదు

తిరుమలాయపాలెం మన సాక్షి గొంతుకతిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు గ్రామ రైతులు పుల్లబూడు రాధ, విజయ భూపాల్ తమ పొలాలకు సంబంధించిన భూమి సరిహద్దుల వివాదంపై తహసీల్దార్‌కు తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.వారి వాదన ప్రకారం, తమకు వారసత్వంగా వచ్చిన భూములు ఉన్నప్పటికీ, సరిహద్దులు సరైన విధంగా గుర్తించకపోవడంతో పొరుగువారు అక్రమంగా సాగు చేస్తున్నారని దీనిపై తహసీల్దార్ ఆవేదన వ్యక్తం చేశారు. సెప్టెంబర్ 6న తాము పంట పొలాల్లో పని చేస్తుండగా పొరుగువారు అడ్డుకుని గొడవకు దిగారని, తహసీల్దార్ వెంటనే సరిహద్దులు చూపించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నామని.ఈ సంఘటనతో రైతులు ఆందోళనకు గురవుతుండగా, సరిహద్దుల సమస్యను పరిష్కరించకపోతే మరింత పెద్ద గొడవలు తలెత్తే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## 82 వేలకు వినాయకుని లడ్డు కైవసం చేసుకున్న పండాల దేవేందర్ గౌడ్

మన సాక్షి గొంతుక ప్రతినిధి ఇబ్రహీంపట్నం:రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని శ్రీ సాయిరాం నగర్ కాలనీ, బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో రెండవసారి గణపతిని ప్రతిష్టించి నవరాత్రులు పూర్తి చేసుకున్న గణనాథుని, శోభాయాత్ర ఎంతో వైభవంగా, శాస్త్రోస్తంగా, సంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కర్ణగూడ మాజీ ఉపసర్పంచ్ పండాల దేవేందర్ గౌడ్ గత సంవత్సరం లంబోదరుని ఆశీర్వాదంతో 62, వేలు, ప్రస్తుత ఈ సంవత్సరం 82 వేల రూపాయలతో గణనాథుని దీవెనలతో లడ్డును కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా పండల దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ వరుసగా రెండోసారి గణనాథుని లడ్డు కైవసం చేసుకోవడం మా అదృష్టమని, సంతోషకరమని, మా ఇంటికి గణనాథుని ఆశీస్సులు, ఎల్లప్పుడు ఉంటాయని భావించారు.

## మూగాజీవాల ప్రాణాలు తీసినా విద్యుత్ తీగలు



జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం సెప్టెంబర్ 07 మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి (గంగాధర మధుసూదన్)గొల్లపెల్లి మండలం గుంజపడుగు గ్రామం లో సందవేణి బుచ్చయ్య తండ్రి చంద్రయ్య గొల్లపెల్లి శివరు లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫారంకి ఫ్రెండ్షిప్ గేటు పేల్చి ఉండడంతో నేతకు వెళ్లిన గొర్రెలకు కరెంట్ షాక్ కొట్టడంతో అక్కడి అక్కడే మృతి చెందయి, గొర్రెల కాపరి యజమాని దుఃఖంతో ఆవేదన వ్యక్తం చేశాడు.తక్షణమే అధికారులు స్పందించి షాక్ గురై చనిపోయిన మగజీవాల యజమాని సందవేణి బుచ్చయ్య కు పరిహారం ఇవ్వాలని గ్రామ ప్రజాలు గొర్లకాపరులు డిమాండ్ చేశారు,గొర్ల కాపరులకు విద్యుత్ శాఖ అధికారులు న్యాయం చెయ్యాలి అని కోరుతున్నారు.

## ముదిరాజ్ సంఘం మహిళా గర్జనలో బొర్రా జ్ఞానేశ్వర్



మన సాక్షి గొంతుక:మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా గర్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని పట్టణ మహిళా అధ్యక్షురాలు సునీత నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు దోరేపల్లి లక్ష్మీ రవీందర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడిన నేతలు ముదిరాజ్‌లను బీసీ %–%డి నుండి బీసీ %–%ఏ లోకి చేర్చాలని ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎన్.పి. వెంకటేష్, మైత్రి యాదయ్య, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు గోనెల శ్రీను, ముదిరాజ్ సంఘం నాయకులు ఎన్. శ్రీనివాసులు, వెంకటయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పురస్కారం





మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి)భారతీయ జీవిత బీమా సంస్థలో ప్రతిభగల భీమా సఖి ఏజెంట్లు ప్రతిభను ప్రదర్శిస్తూ ఉన్నత శిఖరాలలో నిలబడేందుకు అవకాశం కోసం ఎదురు చూస్తున్నారని అట్లాంటి ఏజెంట్లను భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్లప్పుడూ గౌరవిస్తూ ఉంటుందని ఎల్ఐసి హైదరాబాదు డివిజన్ సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి అన్నారు. గద్వాల్ బ్రాంచ్ పరిధిలో నూతనంగా ఏజెన్సీ వృత్తిలోకి వచ్చి అద్భుతమైన ప్రతిభ కనబరిచిన ఏజెంట్లను వారి వారి గృహాలలో సన్మానించే కార్యక్రమాన్ని ఆమె చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు ఏజెంట్లను ఆమె ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాలలో సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి మాట్లాడుతూ భీమా అనేది ప్రతి కుటుంబానికి ధీమాను అందిస్తున్నదని ఈ అవకాశాన్ని ఈ కుటుంబము సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలు ప్రతి ఒక్క కుటుంబం భీమాతో సురక్షితంగా ఉండే విధంగా చర్యలు ప్రారంభించిందని అందులో భాగంగానే ప్రతి పాలసీదారుడికి భారంగా మారిన ఇన్సూరెన్స్ ప్రీమియంపై జిఎస్టినీ రద్దు చేసిందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క ఏజెంట్ ప్రతి ఒక్క బీమా సఖి గమనించుకుంటూ పాలసీదారులకు సమాచారాన్ని చేరవేయాలని ఆమె కోరారు. అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో భీమా సఖిలుగా గద్వాల్ పట్టణానికి చెందిన రేణుక విష్ణు అనంతపూర్ గ్రామానికి చెందిన రేఖ కరుణాకర్ కొండేరు గ్రామానికి చెందిన భార్గవి తండ్రి బిచ్ పల్లి లను ఆమె సన్మానించారు, అభినందించారు. బీమా సఖిలకు భీమా ఉద్దేశాలను వారికి అర్థమయ్యే విధంగా తెలియపరచి మార్గనిర్దేశం చేసిన అభివృద్ధి అధికారి లక్ష్మీనారాయణ ను ఆదర్శంగా తీసుకోవాలని ఆమె సూచించారు. బీమా సఖిగా నియమింపబడి ఆరు నెలల కాలం పూర్తి కాకమునుపే ఉత్తమ ప్రతిభ కనబరిచిన బీమా సఖి లను సన్మానించడం గర్వంగా ఉందని ఆమె అన్నారు. ప్రతి కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా బీమా సఖీలుగా మారి తమ కాళ్లపై తాము నిలబడి కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తూ కొనసాగడం అభినందనీయమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా పలువురు బీమా సఖిలు మాట్లాడుతూ బీమా సఖి ఉద్దేశాలను ఒకటికి రెండుసార్లు విడమర్చి తెలియపరచి సామాజిక బాధ్యతను వ్యక్తిగత ఆర్థిక స్థితిగతులను సుస్థిరపరచుకునేందుకు మా వెన్నంటే ఉండి మాకు గైడ్ చేసిన మా అభివృద్ధి అధికారి బాదం లక్ష్మీనారాయణకు ఎల్లప్పుడూ రుణపడి ఉండడమే కాకుండా ఆయన చూపిన మార్గంలో కొనసాగుతూ హైదరాబాద్ డివిజన్ కే పేరు వచ్చే విధంగా కృషిచేసి సత్ఫలితాలు సాధిస్తా మని వారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ ప్రసాద్ రావ్, మేనేజర్ సేల్స్ రవీందర్, గద్వాల్ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కులశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు, ఐసీఈయు గద్వాల్ బ్రాంచ్ సెక్రటరీ రంగారావు పాల్గొన్నారు.

## సిపిఎం నేత జియావుద్దీన్ కు నివాళులర్పించిన సిపిఎం శ్రేణులు






తిరుమలాయపాలెం సెప్టెంబర్ 7 (మన సాక్షి గొంతుక)యుటిఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జెడ్పి కోఆప్షన్ నెంబర్ సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్ డి జియావుద్దీన్ ఆకస్మిక మృతి మృతదేహంపై జెండా కప్పి నివాళులర్పించిన నాయకత్వం అనంతరం సంతాప సభ జరిగింది ఈ యొక్క సభలో సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ కామ్రేడ్ జియావుద్దీన్ గారి లేని లోటు పార్టీకి తీరని లోటు అని గ్రామాల్లో పార్టీని విస్తరించడం కోసం ఆహార నిశలు కృషి చేసిన మహనీయుడని జెడ్పి కోఆప్షన్ మెంబర్గా మండల సమస్యలపై గల మెత్తి వాటి పరిష్కారం కోసం పనిచేసిన నాయకుడని గ్రామ గ్రామాన పార్టీని విస్తరించటం కోసం అహర్నిశలు కృషి చేశాడని ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలందరూ కంకణబద్దులు కావాలని కష్టపడి పనిచేసే పార్టీని ముందుకు నడిపే దాంట్లో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు యొక్క కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు అంగిరేకుల నరసయ్య బింగి రమేష్ దాసరి మహేందర్ కొలుచలం స్వామి కాంపాటి బాబురావు దొండేటి నిర్మల్ రావు వశపొంగు వీరన్న వెంకన్న గుండమల్ల ఉపేందర్ నిరుసుల వెంకటేష్ మోర ఉపేందర్ రెడ్డి రావుల కృష్ణారెడ్డి రావుల వెంకటరామిరెడ్డి దొండేటి సుగుణమ్మ దిండు మంగపతి ఎర్ర పుష్పవతి రజియా బేగం తదితరులు పాల్గొన్నారు

## ప్రశ్నించే గొంతుక మూగబోయింది



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 7 (మన సాక్షి గొంతుక )తిరుమలయపాలెం మండలం సుబ్లేడ్ గ్రామానికి చెందిన మాజీ ఉపాధ్యులు కామ్రేడ్ జియావుద్దీన్ సార్ ఆదివారం తెల్లవారుజామున మృతి చెందారు మృతి వార్త తెలుసుకున్న టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాష బోయిన వీరన్న ఉపాధ్యక్షులు ఆర్మీ రవి చంద్రు తండా మాజీ సర్పంచ్ బోడ మంచా నాయక్ ఖమ్మం పట్టణం ముస్తాఫ్ నగర్లో వారి నివాసానికి వెళ్లి వారి జియావుద్దీన్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం చేశారు




## విద్యార్థులు దేశ భవిష్యత్తుకు దిక్సూచి

మన// సాక్షి //గొంతుక// గోదావరిఖని// గోదావరిఖని కార్పొరేషన్ ఏరియా విద్యార్థులు దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటి వారన్నారు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ మేరకు యూనివర్సిటీ పిజి కళాశాలలో ఎన్ఎస్ఎస్ మెగా స్పెషల్ క్యాంప్ శాతవాహన ముగింపు సమావేశానికి విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, యూనివర్సిటీ పిజి కళాశాల ప్రిన్సిపల్ డా ఈ మనోహర్ తో పాల్గొన్నారు. ఇన్ని రోజుల పాటు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అంకితభావంతో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంలో పాల్గొని క్యాంపస్ ను సర్వాంగ సుందరంగా తయారు చేసినందుకు వాలంటీర్లు ను అభినందించారు. ఎమ్మెల్యే చొరవతో పిజి కళాశాలలో ఈ విద్యా సంవత్సరం నుండి ఎంసిఏ కోర్సును ప్రారంభిస్తున్న"దు ఆనందంగా ఉందన్నారు. ముమ్ముందు ఇతర ప్రొఫెషనల్ కోర్సులు కూడా శాంక్షన్ చెయ్యాలని వైస్ ఛాన్సలర్ ను కోరామన్నారు. భవిష్యత్ లో యూనివర్సిటీ పిజి కళాశాల ఏఐసిటి అక్రిడిటేషన్ కి వెళ్ళనుందన్నారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు దేశ భవిష్యత్తుకు దిక్సూచి లాంటి వారన్నారు. యువత శ్రద్ధగా చదువుకొని రాజకీయాల్లోకి వచ్చి ఈ దేశ బంగారు భవిష్యత్లో పాలుపంచు కోవాలన్నారు. ఉక్కు మహిళ, భారత రత్న, భారత దేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ రామగుండాన్నిల ప్లే గ్రౌండ్ అందుబాటులోకి తీసుకొచ్చి రామగుండంను స్పోర్ట్స్ హబ్ గా తయారు చేస్తామన్నారు. పిజి విద్యార్థుల కోసం వసతి గృహ నిర్మాణం కూడా చేపడతామన్నారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ మాజీ ఫ్లోర్ లీడర్, అడ్వకేట్ ప్రకాశ్, ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ సాంబశివ రావు, ఎన్ఎస్ఎస్ నోడల్ ఆఫీసర్ డా ప్రసాద్ బాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా ఎం నరేష్, డా డి కిరణ్మయి, శంకర్ పటేల్ ఇతర అధ్యాపకులు, ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాల ంటీర్లు పాల్గొన్నారు. సభకు నోడల్ ఆఫీసర్స్ ప్రసా ద్ బాబు స్వాగతం పలికి చివరిలో వందన సమర్పణ చేశారు.



## లేమూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ దర్శనం చేసిన కాంగ్రెస్ సీనియర్ నేత కుందూరు జనారెడ్డి

(మనసాక్షి గొంతుక ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 07:)మహేశ్వరం నియోజకవర్గం లేమూరు గ్రామంలో ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు,మాజీ పంచాయతీ రాజ్ %ు% గ్రామీణ నీటి సరఫరా మంత్రి,మొదటి తెలంగాణ అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న కుందూరు జనారెడ్డి వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని పరిశీలించి ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు,కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు,భక్తులు కూడా ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాళ్లగూడలో లడ్డు సవాల్ 4.15 లక్షలకు



శంషాబాద్: మన సాక్షి గొంతుకశంషాబాద్ రాళ్లగూడలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా లడ్డు సవాల్ అంగరంగ వైభవంగా జరిగింది. భక్తుల ఉత్సాహం నిండిన ఈ వేలంలో లడ్డు అక్షరాల రూ.4.15 లక్షలకు అమ్ముడైంది. ఈ లడ్డును జైభవాని నగర్, యాదవ్ కాలనీకి చెందిన గోల్లపల్లి ప్రభాకర్ కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా గోల్లపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ"గణపతి బప్పా ఆశీర్వాదం ఎల్లప్పుడూ మా కుటుంబంపై ఉండాలని కోరుకుంటున్నాను. ఇంతటి ధరకు లడ్డును దక్కించుకోవడం మా అదృష్టంగా భావిస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉత్సవాల్లో పాలుపంచుకుంటూ గణేశుని కృపకు పాత్రులమవుతాం" అని అన్నారు.అలాగే యువకులు మాట్లాడుతూ%ొ% "లడ్డు సవాల్‌లో ప్రజల ఉత్సాహం చూసి చాలా ఆనందంగా ఉంది. ఇంత పెద్ద మొత్తానికి లడ్డు అమ్ముడవడం మా కాలనీకి గౌరవం. ఇలాంటి కార్యక్రమాలు యువతలో భక్తి, సేవా భావాలను పెంపొందిస్తాయి" అని పేర్కొన్నారు.కార్యక్రమంలో గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని మరింత జాతర వాతావరణంలో కొనసాగించారు.

## లైట్ మోటర్ వాహన ఉపాధ్యక్షుడు ఎన్నికలు ఉపాధ్యక్షుడు ఎన్నికైన తోకల శివ నాగేశ్వరరావు



మనస్సాక్షి గొంతుక ప్రతినిధి ఏడుకొండలు నల్లగొండ జిల్లా అనుముల మండలం హాలియా పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో లైట్ మోటార్ వాహన ఉపాధ్యక్షుడు ఎన్నికలు జరిగినాయి ఇందులో భాగంగా అధ్యక్షుడిగా మండల ముత్యాలు ఎన్నికయ్యారు ఉప అధ్యక్షునిగా తోకల శివ నాగేశ్వరరావు,కంభం వెంకటరెడ్డి, అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మారుపాకల మల్లికార్జున్, కోశాధికారిగా కుందూరుశ్రీనివాసరావు, సహాయ కార్యదర్శిగా బొంగరాల ఏసు రాజు, ఎన్నిక కావడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో తోకల నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రైవర్స్ కానీ ఓనర్స్ కానీ ఎవరికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా వెహికల్ పరంగా గానీ ఎలాంటి ఇబ్బంది వచ్చినా నేను మీకు అందుబాటులో ఉండి ఎలాంటి ప్రాబ్లం అయినా సాల్వ్ చేయడానికి తారతమ్య భేదం లేకుండా చూసుకుంటానని మాట ఇవ్వడం జరిగింది . అదేవిధంగా నన్ను ఎన్నుకున్నటువంటి డ్రైవర్ ఓనర్సకిను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను అని అన్నాడు ఇట్టి అధ్యక్ష ఎన్నికలలో డ్రైవర్స్ కం ఓనర్స్ పాల్గొనడం జరిగింది . అందులో భాగంగా మధు,అనిల్,అనిల్,నరేష్ విటల్ తదితరులు పాల్గొన్నారు



## కన్నుల పండుగగా చండీశ్వర్ యూత్ గణేష్ నిమజ్జనం

-ఆరుట్లలో ఒగ్గు కళాకారుల విన్యాసాలతో నిమజ్జన ఉత్సవాలు
-లడ్డు వేలంలో 82 వేలు మొదటి లడ్డు
-41 వేలు రెండవ లడ్డు పలికిన ధర

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాలమంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామానికి చెందిన చండీశ్వర్ యూత్ వినాయక నిమజ్జన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సంప్రదాయ ఒగ్గు కళాకారులు సంప్రదాయ వేషాధారణతో వినూత్న విన్యాసాలతో కళాకారుల ఆట పాటలతో జనాలను అలరించారు. లడ్డు వేలం పాటలో మొదటి లడ్డును 82 వేలు రావుల బీరప్ప తీసుకోగా, రెండవ లడ్డు 41 వేయి చిందం బుచ్చయ్య తీసుకున్నారు. ఉత్సవాలను తిలకించడానికి ప్రజలు వేలాదిగా తరలి రావడంతో ప్రధాన రోడ్లు స్థంభించాయి.

# ప్రపంచ పాస్టర్స్ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి .




మన సాక్షి గొంతుక గద్వాల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 7 విజయ భాస్కర్

గద్వాల జిల్లా కేంద్రంలోని మహిళా సమైక్య భవనం నందు ప్రపంచ పాస్టర్ దినోత్సవ వేడుక కార్యక్రమానికి ముఖ్యఅతిథిఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి హాజరయ్యారు.ఎమ్మెల్యే సతీమణి గారి చేతుల సీనియర్ పాస్టర్ లకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే సతీమణి శ్రీమతి బండ్ల జ్యోతి గారికి పాస్టర్ శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూ పాస్టర్స్ అందరికీ ముందుగా ప్రపంచ పాస్టర్ దినోత్సవ శుభాకాంక్షలు.గ్రామీణ ప్రాంతాలలో ఇప్పుడిప్పుడే క్రైస్తవ సోదరులల్లో మార్పు రావడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు ప్రతి ఆదివారం చర్చికి వెళ్లి ఆ దేవుని పట్ల భయభక్తులు కలిగి ఉంటున్నారు. ప్రతి ఒక్కరు దేవునిపై కృప దయతో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు తోటి వారికి సహాయపడే విధంగా ఉంటున్నారు. యువతలో కూడా దేవుని పట్ల భక్తి భావం పెరగడం జరుగుతుంది. దీనికి ముఖ్య కారణం పాస్టర్లు గ్రామాలలో ప్రతి ఆదివారం నాడు దేవుని గురించి విశేషమైన విషయాలను ప్రజలకు తెలియజేయడంతో వారికి దైవభక్తి పెరగడం జరిగింది. ఇదేవిధంగా ప్రజలను మార్పు రావడంతో కులమత తేడాలు లేకుండా గ్రామాల్లో అందరూ సమానంగా జీవించడం జరుగుతుంది. ప్రతి ఒక్కరిపై దేవుని కృపకు ఉండాలని ఆకాంక్షించారు.అదేవిధంగా పాస్టర్లు కు ఎమ్మెల్యే గారి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ మాజీ చైర్ పర్సన్ రామేశ్వరమ్మ కురుమన్న, గద్వాల జిల్లా సంఘ పాస్టర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్‌లో కొండముల్లా వెంకటయ్య స్మారక స్థూపం ప్రారంభం



మన సాక్షి గొంతుక/(సెప్టెంబర్ 07,మహమ్మదాబాద్ ప్రతినిధి):

మహబూబ్‌నగర్ జిల్లా, మహమ్మదాబాద్:ప్రతి ఒక్కరూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మహమ్మదాబాద్ మండలం గాదిరాళ్ గ్రామంలో మాజీ ఉపాధ్యాయుడు కొండముల్లా వెంకటయ్య స్మారక స్థూపాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. ఆ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరిస్తూ ముందుకు సాగితేనే సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.వెంకటయ్య టీచర్ జీవితాంతం అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ పేదల కోసం, బలహీన వర్గాల కోసం సేవలందించారని ఆయన కొనియాడారు. "ఈనాడు ఆయన మనలో లేకపోవడం బాధాకరం. కానీ ఆయన కలలు కనిన సమాజ నిర్మాణం కోసం మనం అందరం కలిసికట్టుగా కృషి చేయాలి" అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇకపై పరిగి నియోజకవర్గ కేంద్రంలోనే వెంకటయ్య స్మారక స్థూపం ఏర్పాటు చేస్తామని, అదేవిధంగా ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా వెంకటయ్య పేరుతో మీనా ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామని రామ్మోహన్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బేబీ రాజు, మండల అధ్యక్షుడు కేఎం నారాయణ, జితేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ రాములు, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా నాయక్, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు బోరు కృష్ణయ్య, ఎరన్‌పల్లి శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు, పలు యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు రజిత



మన// సాక్షి //గొంతుక //గోదావరిఖని//పెద్దపెల్లి జిల్లా పాలకుర్తి ఎల్కలపల్లి 21 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలిగా సేవలను అందిస్తూ , ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులకు విద్యాబుద్ధులను నేర్పి ఉన్నతంగా తీర్చిదిద్దడంలో పాలుపంచుకొని, గత ఏడు సంవత్సరాల నుండి యుపిఎస్ ఎల్కలపల్లి , మండలం: పాలకుర్తి,పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా సేవలు అందిస్తూ మాతృభాషను, ఆంగ్ల భాషను, విజ్ఞాన శాస్త్రాన్ని బోధిస్తూ కృషి చేస్తున్న రజిత మేడం గారు ఈ సంవత్సరం పెద్దపల్లి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎన్నిక కావడాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాం.లి

# రైతుల తిప్పలు అగామగోచరం

## యూరియా కోసం గంటల తరబడి క్యూ లైన్ లో నిరీక్షణ



మన సాక్షి గొంతుక/మహమ్మదాబాద్ (సెప్టెంబర్ 07, ప్రతినిధి):మహమ్మదాబాద్ మండలంలోని రైతులు యూరియా కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పంటల సాగు దశలో అత్యవసరంగా అవసరమైన యూరియా ఎరువులు అందక రైతులు గంటల తరబడి పంపిణీ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిలబడి వేదన చెందుతున్నారు.ఆదివారం దేశాయిపల్లి ఆగ్రో రైతు మిత్ర సేవా కేంద్రం (ట్రెండర్స్ ఎరువుల దుకాణానికి ఒక లారీ యూరియా చేరుకోవడంతో చుట్టుపక్కల గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో అక్కడకు చేరుకున్నారు. యూరియా కోసం రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ దుకాణ యజమానిపై విరుచుకుపడ్డారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో యజమాని పోలీసులకు సమాచారం ఇవ్వగా, వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు రైతులను శాంతింపజేశారు. అనంతరం పోలీసుల సమక్షంలో రైతులకు యూరియా టోకెన్ల పంపిణీ చేశారు.ఈ టోకెన్లకు రేపు ఉదయం యూరియా పంపిణీ చేస్తామని తెలిపారు.రైతులు మాట్లాడుతూ, ప్రతిసారీ యూరియా కోసం ఇలా ముప్పు తిప్పలు పడటం వల్ల పంటలకు నష్టం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రైతులకు అవసరమైనంత యూరియా అందుబాటులో ఉంచాలని, సరఫరా వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.






# తుర్కయంజాల్ జన చైతన్య కాలనీలో నూతన కమిటీ

మన సాక్షి గొంతుక ప్రతినిధి తుర్కయంజాల్: రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జనచైతన్య కాలనీలో నూతన కమిటీ పాలక వర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ రాష్ట్ర నాయకులు కొత్త కురుమ శివకుమార్, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ( మాజీ సర్పంచ్). కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్. నూతన పాలకవర్గ అధ్యక్షులు అంబోజి అనిత జగదీష్ యాదవ్, ఉపాధ్యక్షులు ఎర్రవోతు వెంకటేశ్వర రెడ్డి, ఇంద్రవత్ బుజ్జి లక్ష్మణ్ నాయక్, జనరల్ సెక్రెటరీ గంగిరెడ్డి వీణ మధుసూదన్ రెడ్డి, సెక్రటరీ గుండ సునీత శ్రీశైలం, దెంధి స్వాతి సిద్ధప్ప రెడ్డి, నారెడ్ల సుష్మ రాజశేఖర్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీ సమ్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి దొంతం లావణ్య చంద్రశేఖర్ రెడ్డి, కల్చరల్ సెక్రెటరీ పళ్ళ రోహిత్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు జొన్నాడ జలంధర్ రెడ్డి, కమిటీ సభ్యులకు అభినందలు తెలిపారు.



## మత్స్యకారుల సహకార సంఘం అధ్యక్షుడిగా పగడాల దేవేందర్ ఏకగ్రీవ ఎన్నిక

మన సాక్షి గొంతుక ప్రతినిధి గుర్రంపోడు:నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం చామలేడు మత్స్యకారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా చామలేడు గ్రామానికి చెందిన పగడాల దేవేందర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం చామలేడు గ్రామపంచాయతీలో ఏర్పాటుచేసిన మత్స్య సహకార సంఘం సొసైటీ సభ్యుల సమక్షంలో పగడాల దేవేందర్ ను చామలేడు మత్స్యకార సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కట్ట లింగయ్య (మేస్త్రి) ప్రధాన కార్యదర్శిగా కట్ట రామకృష్ణ, డైరెక్టర్లుగా చాడ యాదయ్య,చాడ శంకర్,కట్ట చందు,సంగెం గణేష్,పొగాకు శ్రీనివాస్, పర్సనబోయిన శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా చామలేడు మత్స్యకారుల సహకార సంఘం సొసైటీ అధ్యక్షులు పగడాల దేవేందర్ మాట్లాడుతూ.. చామలేడు గ్రామపంచాయతీ పరిధిలో మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన చామలేడు మత్స్యకారుల సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చామలేడు మాజీ సర్పంచ్ చాడ చక్రవర్తి,కట్ట శ్రీశైలం,వెలుగు యాదయ్య,చాడ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆరుట్లలో ఎక్కడ చెత్త అక్కడే

మన సాక్షి గొంతుక ప్రతినిధి మంచాల:మంచాల మండలం మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్లలో ఎక్కడ చూసినా డంపింగ్ యార్డ్ ని తలపిస్తుంది. వర్షాకాలం విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉంది. చెత్త ఎరి వేతలో గ్రామపంచాయతీ అధికారులు విఫలమయ్యారని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికప్పుడు చెత్తను ఏరివేసి గ్రామంలోని రోడ్లను శుభ్రపరచాలని స్థానికులు కోరుతున్నారు. ఆరుట్ల గ్రామంలో రెండు సంవత్సరాల నుంచి దోమల నివారణ చర్యలు లేవని గ్రామస్తులు చెబుతున్నారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన ఆరుట్లలోనే ఇలా ఉంటే మండలంలోని కొన్ని తండాల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఘనంగా 108 హోమ గుండాలతో శివపార్వతి

# తిరుకళ్యాణ మహాహోమం



మన సాక్షి గొంతుక ప్రతినిధి/ శంకర్‌పల్లి: (రాజేష్ గౌడ్ గండేటి):

రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని పర్వేద అనుబంధ గ్రామమైన కొత్తగూడ గ్రామ శివారులో గల శ్రీ పాతాళ త్రికోణ మహా సుందరి ఆలయంలో 108 హోమ గుండాలతో శివపార్వతి తిరుకళ్యాణ మహాహోమం ఆదివారం ఘనంగా జరిగింది.

తిరుమల తిరుపతి దేవస్థానం హథీరాంజీ మఠం పీఠాధిపతి ఓం ప్రకాష్ మహంత్, మహారాజ స్వామిజీ శ్రీ రాజరాజేశ్వరి పీఠం శ్రీ చక్ర ఆధీనం కన్యాకుమారి ఆధ్వర్యంలో హోమాలు జరిపారు. ఈ హోమంలో పాల్గొన్న దంపతులు కళషం, పగడం తీసుకువచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. హోమం అనంతరం దంపతులందరికీ గంగా, కావేరి, గోదావరి, తాంబ్రభరణి, రామేశ్వరం, కన్యాకుమారి జలాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాయోగంలో పాల్గొన్న వారికి ఆరోగ్యం, దీర్ఘాయుష్మ, అష్టఐశ్వర్యం, వివాహ యోగం, సంతానం, అన్ని రకాల ఇబ్బందులను తొలగించి, రక్షించి కాపాడే ఆ దేవతా మూర్తి, అమ్మలగన్న అమ్మ, మూలపుటమ్మ అయిన 'పాతాళ త్రికోణ మహా సుందరి మహాకాళి" ఆలయాన్ని వేదాల్లో" కలౌ కాళీ గణపతిం" అని చెప్పిన విధంగా ప్రతి ఒక్కటి జరుగుతుందని తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ధర్మకర్త మాధవరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.